

5లో

రాబోయే మూడు సంవత్సరాలలో అర్హుల అందరికి ఇందిరమ్మ ఇళ్లు :మంత్రి పొంగులేటి

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -160 బుధవారం 10 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# నేపాల్‌లో హింసాకాండ

**నేపాల్ వీధుల్లో పేట్రేగిన అరాచక శక్తులు**

**మంత్రులు, నేతలపై, ఇండ్లపై దాడులు**

**పార్లమెంట్, సుప్రీం కోర్టు సహా పలు కార్యాలయాలకు నిప్పు,**

**ప్రధాని ఓలి రాజీనామా**



ఖాట్మండు : **సెప్టెంబర్ 09 (జర్నలిస్ట్ వార్త) :** నేపాల్‌లో రెండో రోజైన మంగళవారం కూడా నిరసనలు, ఆందోళనల ఉధృతి కొనసాగింది. ప్రభుత్వ అవినీతిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, సోమవారం నాటి పోలీసుల దారుణ చర్యలను ఖండిస్తూ ప్రధాని, అధ్యక్షుడు సహా పలువురు నేతల ఇండ్లకు, పాలక పార్టీ కార్యాలయాలకు ఆందోళనకారులు నిప్పంటించారు. పార్లమెంట్ భవనాన్ని, సుప్రీం కోర్టు భవనాన్ని కూడా వదిలిపెట్టలేదు. మిగతాది 2లో...

## ఈ ఫార్ములా.. ఓ లొట్టపీసు కేసు

**మరోమారు కెటిఆర్**

**పాలమూరుకు దగా చేశారని రేవంత్‌పై విమర్శలు**



హైదరాబాద్ **సెప్టెంబర్ 09 (జర్నలిస్ట్ వార్త) :** తనపై పెట్టిన ఫార్ములా–ఈ కేసు ఒక లొట్టపీసు కేసు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోసారి చెప్పారు. ఈ విషయంలో లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం అని, సిఎం రేవంత్‌రెడ్డి లై డిటెక్టర్ పరీక్ష సిద్ధమా అంటూ సవాలు విసిరారు. ఈ పరీక్షతో ఎవరు ఏమిటో ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు. హైదరాబాద్‌కి ఫార్ములా– ఈ రేసు తీసుకురావడానికి తాను అన్ని ప్రయత్నాలు చేశానని చెప్పారు. ఈ రేసు కోసం ప్రభుత్వం నుండి రూ. 46 కోట్లు– ఇవ్వాలని తానే ఆదేశాలు ఇచ్చానని, ఆ డబ్బులు నేరుగా నిర్దేశిత ఖాతాలోకి చేరాయని తెలిపారు. ఇందులో రూపాయి కూడా ఎక్కడా తారుమారు కాలేదని, ప్రతి రూపాయికి లెక్క ఉందని అన్నారు.

## వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి

**ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి**

**రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి**

**కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సిఎం రేవంత్ వినతి**

న్యూఢిల్లీ **సెప్టెంబర్ 09 (జర్నలిస్ట్ వార్త) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ– అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. మిగతాది 2లో...



## నిందితులను ప్రాసిక్యూట్ చేయటానికి అనుమతివ్వండి

**ఈ-కార్ రేసింగ్ కేసుపై ప్రభుత్వానికి ఏసీబీ లేఖ**



హైదరాబాద్ **సెప్టెంబర్ 09 (జర్నలిస్ట్ వార్త) :** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ–కార్ రేసింగ్ కేసులో నిందితులను ప్రాసిక్యూట్ చేయటానికి అనుమతినివ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఏసీబీ అధికారులు లేఖ రాశారు. ఈ–కార్ రేసింగ్‌కు సంబంధించి దర్యాప్తు పరంగా అనేక వివరాలను,మిగతాది 2లో...

# గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

**- మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి**

**- కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించంది**

**- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం**

హైదరాబాద్ **సెప్టెంబర్ 09 (జర్నలిస్ట్ వార్త) :** గ్రూప్–1 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు మంగళవారం కీలక తీర్పు చెప్పింది. మెయిన్స్ పరీక్ష పేపర్లను పున్ణమూల్యాంకనం చేయాలని




# కూటమిలో జోష్

**అనంతపురంలో టీమ్ ఎన్డీఏ తొలిసభకు ఏర్పాట్లు పూర్తి**

**అధికారంలోకి వచ్చాక ఎన్డీఏ పార్టీల తొలి ఉమ్మడి సభ**


**అనంతపురంలో 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' పేరుతో భారీ బహిరంగ సభ**

**హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**15 నెలల పాలన, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరణ**

**సుమారు 3.5 లక్షల మంది హాజరవుతారని అంచనా**

**కూటమి ఐక్యతను చాటేలా సభ నిర్వహణ**




అమరావతి **సెప్టెంబర్ 09 (జర్నలిస్ట్ వార్త) :** 15 నెలల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో తొలిసారి రాష్ట్రంలోని మూడు ఎన్డీఏ పార్టీలు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నాయి. అనంతపురంలో 'సూపర్ సిక్స్ – సూపర్ హిట్' పేరిట నిర్వహిస్తున్న ఈ భారీ సభకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. అధికారంలోకి వచ్చాక తొలిసారి టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా రాజకీయ సభను నిర్వహిస్తున్నాయి. ఎన్డీఏ కూటమి తొలి ఉమ్మడి సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, రాష్ట్ర బీజేపీ అగ్రనేతలు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ తదితరులు హాజరు కానున్నారుమిగతాది 2లో...

## 17వ ఉపరాష్ట్రపతిగా సీపీరాధాకృష్ణన్

**ఎన్డీఏ అభ్యర్థికి 452 ఓట్లు,**

**ఇండీ కూటమి అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు**

న్యూఢిల్లీ **సెప్టెంబర్ 09 (జర్నలిస్ట్ వార్త) :** దేశ 17వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. ఎన్డీఏ అభ్యర్థి అయిన ఆయనకు 452 ఓట్లు రాగా, ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. 152 ఓట్ల మెజార్టీతో రాధాకృష్ణన్ గెలుపొందారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన పోలింగ్ మంగళవారం పార్లమెంట్ హౌస్‌లోని వసుధ రూమ్ నెంబర్ ఎఫ్ 101లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగింది.మిగతాది 2లో...



# కూటమిలో జోష్

.(మొదటి పేజి తరువాయి)

బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ భారీ బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 3.5 లక్షల మంది హాజరయ్యేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. కూటమికి కంచుకోటగా నిలిచిన అనంతపురం జిల్లా ఈ సభకు వేదికైంది. రాష్ట్రంలో ఎన్డీఏ పార్టీలు నిర్వహించే తొలి రాజకీయ సభ కావటంతో దీన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఏడాది కాలంలోనే అత్యంత కీలకమైన నిర్ణయాలతో పాటు ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను పూర్తి చేసి ప్రజలకు సంక్షేమం అందించటంపై ఈ సభలో ప్రధానంగా మూడు పార్టీల నేతలు ప్రస్తావించనున్నారు.
ఉమ్మడిగా అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలతో ఇప్పటికే లక్ష కోట్ల రూపాయలకు పైగా సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరింది. అలాగే రాష్ట్రంలో అమరావతి, పోలవరం, పోర్టులు, ఎయిర్ పోర్టు ప్రాజెక్టులు సహా వేర్వేరు అభివృద్ధి కార్యక్రమాల ప్రాజెక్టులు పట్టాలెక్కి వేగంగా నిర్మాణం పూర్తి చేసుకోనున్న అంశాలను ఈ వేదిక ద్వారా కూటమి పార్టీల అగ్రనాయకత్వం ప్రజలకు వివరించనుంది.

సూపర్ సిక్స్ పథకాల చిహ్నంతో వేదిక
కూటమి సర్కారు అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన లోగోతో రూపొందించిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ తో వేదికను తీర్చిదిద్దారు. 100 అడుగుల పొడవు, 60 అడుగుల వెడల్పుతో ఏర్పాటు చేసిన వేదికపై సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేశ్ తో పాటు బీజేపీ రాష్ట్ర నాయకత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆసీనులయ్యేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. సభ నిర్వహిస్తున్న 70 ఎకరాల ప్రాంగణంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ పేరిట జెండాలను, హోర్డింగ్ లను ఏర్పాటు చేశారు.
ఇక వేదిక ప్రాంగణానికి దారితీసే మార్గాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ, లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరుల ఫ్లెక్సీలను పార్టీ శ్రేణులు ఏర్పాటు చేశాయి. అనంతపురంలోని ప్రధాన కూడళ్లతో పాటు దారి పొడవునా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన జెండాలు, తోరణాలతో సభకు వచ్చేవారిని ఆహ్వానించేలా స్వాగత ఏర్పాట్లు చేశారు.
మూడు పార్టీల తరపున ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో అనంతపురంలో పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నారు. అలాగే భారీస్థాయిలో జనం తరలిరానున్న నేపథ్యంలో తాగునీరు, భోజనాలకు ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడే ఆహారం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

# నేపాల్‌లో హింసాకాండ

(మొదటి పేజి తరువాయి)
పలువురు మంత్రులు, పార్టీల నేతలపై దాడులు కూడా జరిగాయి. ముఖంపై రక్తమోడుతూ, తగలబడుతున్న ఇండ్ల వద్ద కూలబడిపోయిన నేతలకు సంబంధించి పలు దృశ్యాలు, వీడియోలు బయటకు వచ్చాయి. కాంతిపూర్ పబ్లికేషన్స్, ఖాట్మండు పోస్ట్ వంటి పత్రికల కార్యాలయాలు కలిగిన భవనానికి కూడా ఆందోళనకారులు నిప్పంటించారు. ఖాట్మండు లోయలోని మూడు జిల్లాల్లో ఉదయం నుంచి కర్ఫ్యూను విధించినప్పటికీ ఆందోళనకారులు ఏమాత్రమూ పట్టించుకోలేదు.

**ప్రధాని రాజీనామా**
కాగా, దేశంలో నెలకొన్న అరాచక పరిస్థితుల నేపథ్యంలో మంగళవారం ప్రధాని కె.పి.శర్మ ఓలి తన పదవికి రాజీనామా చేశారు. 'సమస్యకు ఒక పరిష్కారాన్ని కనుగొనేందుకు వీలుగా, రాజకీయంగా దీన్ని పరిష్కరించడంలో సాయపడేందుకు" తాను రాజీనామా చేసినట్టు ఓలి ప్రకటించారు. ఆయన రాజీనామాను అధ్యక్షుడు వెంటనే ఆమోదించారు.
ఈ పరిస్థితుల్లో సైన్యం చేతుల్లోకి పగ్గాలు వెళ్ళేలా కనిపిస్తోంది. మంత్రులు, ఇతర నేతలను ఆర్మీ బ్యారక్స్‌లోకి తరలిస్తున్నట్లు వార్తలందాయి. మంత్రుల ఇండ్లపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో హెలికాప్టర్ల ద్వారా వారిని తరలిస్తున్నట్టు ఖాట్మండు పోస్ట్ తెలిపింది. ఆందోళనలు, నిరసనలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడాన్ని ఖండిస్తూ ఆరోగ్య శాఖ మంత్రి రాజీనామా చేశారు.
దేశంలో సామాజిక మాధ్యమాలపై విధించిన నిషేధాన్ని ప్రభుత్వం ఎత్తివేసినప్పటికీ ఆందోళనకారులు తమ ఆందోళన లను విరమించలేదు. ప్రధానంగా జెడ్ జనరేషన్ ప్రభుత్వ అవినీతిని తీవ్రంగా ఖండిస్తోంది. సోమవారం నాడు ఉధృతంగా ప్రారంభమైన నిరసనలు, ఆందోళ నల్లో 19మంది మరణించగా, 400మందికి పైగా గాయపడ్డారు.

**సంయమనం పాటించాలి : ఆర్మీ విజ్ఞప్తి**
సంయమనం పాటించా లంటూ ఆందోళనకారులకు ఆర్మీ విజ్ఞప్తి చేసింది. దేశ సార్వభౌమాధికా రానికి, ప్రాదేశిక సమగ్రతకు కట్టుబడి వున్నామని ప్రకటించింది. తాజా పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా వుండి, దేశ ఐక్యతను, సామాజిక సామరస్యతను కాపాడాలని కోరింది. అరుదైన రీతిలో నేపాల్ ఆర్మీ, ఇతర భద్రతా సంస్థల చీఫ్‌లు కలిసి సంయుక్తంగా ప్రజలను సంయమనం పాటించాలంటూ విజ్ఞప్తి చేశారు. జాతీయ ఆస్తులను కాపాడుకోవాలని కోరారు. ఈ ప్రకటనపై ఆర్మీ చీఫ్ అశోక్ రాజ్ సిగ్దల్, చీఫ్ సెక్రటరీ ఏక్‌నారాయణ్, హోం కార్యదర్శి, సాయుధ పోలీసు బలగాల చీఫ్ ప్రభృతులు సంతకాలు చేశారు.

**బట్టలు ఊడదీసి నడిరోడ్డుపై లాక్కెళుతూ%**
%నేపాల్ డిప్యూటీ ప్రధాని, ఆర్థికమంత్రి విష్ణుప్రసాద్ పౌడల్‌పై నిరసనకారులు చేయి చేసుకున్నారు. ఆయన బట్టలు కూడా ఊడదీసి కొంతమంది వ్యక్తులు ఆయన కాళ్లూ, చేతులుపట్టుకుని ఈడ్చుకుని వెళు తున్న వీడియోలు బయటకు వచ్చాయి. మాజీ మంత్రి ఏక్‌నాథ్ ఢకాల్‌ను కూడా అలాగే బట్టలూడదీసి వీధుల్లో ఈడ్చుకువెళ్ళారు.

**విదేశాంగమంత్రి నిర్బంధం**
పాలక సంకీర్ణంలో భాగస్వామి అయిన నేపాలీ కాంగ్రెస్ నేత షేర్ బహదూర్ దేబా, ఆయన భార్య, ప్రస్తుత విదేశాంగ మంత్రి అర్జూ రాణా దేబాలపై వారి నివాసంలోనే దాడి జరిగింది. వారిని ఆందోళనకారులు తొలుత తమ కస్టడీలో అట్టిపెట్టుకు న్నారు. ఇంటిని మొత్తంగా విధ్వంసం చేశారు. తర్వాత మండుతున్న ఇంటి నుండి మంత్రిని తరలించారు.

# వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి

(మొదటి పేజి తరువాయి)
ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు. ఈ భేటీ-లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు- ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు- అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు-, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కూడా ఆయన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

# గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

(మొదటి పేజి తరువాయి)
సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో అనేక లోపాలకు పాల్పడిందన్నారు. ఆచరణలో అనేక అవకతవకలు జరిగాయని గుర్తించినట్టు తీర్పులో పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు, వాళ్లు సమర్పించిన పత్రాల పరిశీలన, విశ్లేషణ తరువాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను కమిషన్ పారదర్శకంగా నిర్వహించలేదని తేలిందన్నారు. కమిషన్ పారదర్శకత, సమగ్రతను కొనసాగించలేదనీ, పక్షపాతంతో వ్యవహరించిందని తప్పుపట్టారు. కమిషన్ ఉద్యోగ నియామక నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. నిర్లక్ష్యం, అసమర్థత కనబడ్డాయన్నారు. నిరుద్యోగ యువత ఎంతో శ్రమించి గ్రూప్ -1 ఉద్యోగం సాధించాలనే ప్రయత్నాలకు అవరోధం కల్పించిందన్నారు. నిత్యం పది గంటలకుపైగా చదువుకోవడం, కోచింగ్ సెంటర్స్‌కు వెచ్చించడం, ఉన్న ఉద్యోగానికి రాజీనామా చేసి చదివిన అభ్యర్థులకు నిరాశ చేకూర్చిందన్నారు. మూల్యాంకన వ్యవహారంతోపా టు విధానపరంగా కూడా కమిషన్ లోపాలకు పాల్పడిందన్నారు. గతంలో రెండుసార్లు గ్రూప్-1 పరీక్ష రద్దు అయ్యాయనీ, ఈ మేరకు హైకోర్టు వెలువరించిన తీర్పుల తర్వాత కమిషన్‌లో మార్పులు రాలేదన్నారు. గత మార్చి 10వ తేదీన వెలువరించిన తుది మార్కుల జాబితాను, 30వ తేదీ నాటి జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌లను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. సంజరు సింగ్-యు.పి. పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేసులో సుప్రీం కోర్టు తీర్పులోని సూచనల మేరకు మోడరేషన్ పద్ధతిలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల సమాధాన పత్రాలను మాన్యువల్‌గా తిరిగి మూల్యాంకనం చేయాలని కమిషన్‌ను ఆదేశించారు. ఇలా చేశాకే ఫలితాలను వెల్లడించి నోటిఫికేషన్‌కు అనుగుణంగా పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఒకవేళ పున్ణ మూల్యాంకనం చేయలేకపోతే, గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను రద్దు చేయాలనీ, ప్రిలిమ్స్ పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులకు తిరిగి మెయిన్స్ పరీక్ష జరపాలన్నారు. గత ఏడాది ఫిబ్రవరి 19వ వెలువడిన ఉద్యోగ నోటిఫికేషన్ (నెం.02/2024) మేరకు పరీక్షలను నిర్వహించాలన్నారు. ఈ ప్రక్రియ 8 నెలల్లోగా పూర్తి చేయాలన్నారు. జనరల్ ర్యాకింగ్స్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. తమ తీర్పుకు అనుగుణంగా మళ్లీ మూల్యాంకనం చేయాలని, పున్ణ మూల్యాంకనం సాధ్యం కాకపోతే మళ్లీ మెయిన్స్ నిర్వహించాలన్నారు. 2024 సంవత్సరం ఫిబ్రవరి 19వ తేదీన 563 గ్రూప్ -1 పోస్టుల భర్తీకి సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్‌కు అనుగుణంగానే తిరిగి పోస్టుల భర్తీ ఉండాలన్నారు. అదే ఏడాది మే/జూన్ నెలల్లో ప్రిలిమ్స్, అక్టోబర్‌లో మెయిన్స్ పరీక్షలు జరిగాయనీ, ఈ ఏడాది మార్చిలో మెయిన్స్ ఫలితాలు వెలువడ్డాయనీ, గత ఏప్రిల్‌లో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికేషన్ వెరిఫికేషన్ కూడా పూర్తైందని తీర్పులో ప్రస్తావించారు. అర్హత సాధించిన పలువురు అభ్యర్థులు పోస్టింగుల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో అవకతవకలు, అక్రమాలు జరిగాయంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో హైకోర్టు, న్యాయమూర్తి టీజీపీఎస్సీకి రెండు సూచనలు చేశారు. మెయిన్స్ అభ్యర్థుల పేపర్లు పున్ణ మూల్యాంకనం చేయాలని, పున్ణ మూల్యాంకనం సాధ్యం కాకపోతే మళ్లీ మెయిన్స్ నిర్వహించాలని కమిషన్‌ను ఆదేశించారు. ఇదిలా ఉండగా, సింగిల్ జడ్జి తీర్పుపై ద్విసభ్య ధర్మాసనం ఎదుట అప్పీల్ దాఖలు చేయాలనే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

# 17వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్

(మొదటి పేజి తరువాయి)
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభానేత జేపీ నడ్డా, రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ నేత సోనియా గాంధీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎస్పీ నేత అఖిలేష్ యాదవ్, ఎన్సీపీ ఎంపీ శరద్‌పవర్, సీపీఐ(ఎం) ఎంపీలు జాన్ బ్రిట్టాస్, కె. రాధాకృష్ణన్, అమ్రారామ్, ఎస్.వెంకటేషన్, కేంద్ర మంత్రులతో సహా వివిధ పార్టీలకు చెందిన 767 మంది ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసిన తరువాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. అనంతరం ఉపరాష్ట్రపతి ఎన్నిక రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సెక్రెటరీ జనరల్ పీసీ మోడీ ఫలితాలను వెల్లడించారు. మొత్తం 767 మంది ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 98.2 శాతం ఓట్లు పోలయ్యాయని అన్నారు. అందులో 752 ఓట్లు చెల్లుబాటు కాగా, 15 ఓట్లు చెల్లనివిగా పీసీ మోడీ తెలిపారు. ఎంపీ ఓటు వేయడానికి నిరాకరించడంతో ఒక పోస్టల్ బ్యాలెట్ రద్దు చేసినట్టు పేర్కొన్నారు. రాధాకృష్ణన్‌కు మొదటి ప్రాధాన్యత ఓట్లు 452 రాగా, బి. సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయని తెలిపారు. దేశ ఉపరాష్ట్రపతి పదవికి సీపీ రాధాకృష్ణన్ ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ఎన్నికల ఫలితాలను కేంద్ర ఎన్నికల సంఘానికి అందజేస్తామని పీసీ మోడీ తెలిపారు.

## రాధాకృష్ణన్‌కు పలువురు అభినందనలు

దేశ 17వ ఉపరాష్ట్రపతిగా గెలుపొందిన సీపీ రాధాకృష్ణన్‌కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షాతో పాటు ఇతర కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సంప్రదాయాలను రాధాకృష్ణన్ కాపాడతారని, ప్రతిపక్షాలకు సరైన సమయం కేటాయిస్తారని ఆశిస్తున్నానని ఖర్గే అన్నారు.

## నిందితులను ప్రాసిక్యూట్ చేయటానికి అనుమతివ్వండి

(మొదటి పేజి తరువాయి)
ఆధారాలను నిందితుల నుంచి సేకరించటం జరిగిందని ఈ సందర్భంగా లేఖలో ఏసీబీ అధికారులు పేర్కొన్నట్టు తెలిసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ-కార్ రేసింగ్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా దీని నిర్వహణ కోసం ఇంగ్లాండ్‌కు చెందిన కంపెనీకి రూ.54 కోట్లను చెల్లించారనీ, అయితే ఇందుకు ప్రభుత్వపరమైన నిబంధనలు, మార్గదర్శకాలను ఏ మాత్రమూ పట్టించుకోలేదని కూడా వివరించినట్టు సమాచారం. ముఖ్యంగా హెచ్ఎండీఏ నుంచి కార్ రేసింగ్‌ను నిర్వహించటానికి గానూ రూ.54 కోట్ల మేర చెల్లింపులు జరిపారనీ, ఈ విషయంలో ఆర్బీఐ నుంచి ఎలాంటి అనుమతులూ పొందలేదనీ, అందుకు గానూ రూ.7 కోట్లను జరిమానాగా ఆర్బీఐ రాష్ట్ర ప్రభుత్వానికి విధించిందని కూడా పేర్కొన్నారని తెలిసింది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిపై సమగ్ర విచారణ జరపాలని ఏసీబీని ఆదేశించింది. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు దర్యాప్తును చేపట్టి ఈ-కార్ రేసింగ్‌తో సంబంధమున్న అప్పటి రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాల శాఖ మంత్రి, ప్రస్తుత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ప్రధాన నిందితుడిగా, అప్పటి హెచ్ఎండీఏ డైరెక్టర్, ప్రస్తుత సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను రెండో నిందితుడిగా, హెచ్ఎండీఏ సీఎఫ్ఓ బి.రెడ్డిని మూడో నిందితుడిగా పేర్కొంటూ ఎఫ్ఐఆర్‌ను కూడా నమోదు చేసింది. పైన పేర్కొ న్నవారితో పాటు ఈ-కార్ రేసింగ్‌ను నిర్వహించిన ఇంగ్లాండ్ కంపెనీ నెక్స్ట్ జెన్ సీఈఓ కిరణ్‌లను కూడా విచారించింది. మొత్తమ్మీద తాము ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నిందితులను ప్రాసిక్యూట్ చేయటానికి అనుమతులివ్వాలని తాజాగా ప్రభుత్వానికి ఏసీబీ అధికారులు లేఖ రాసినట్టు తెలిసింది. దీనిపై ప్రభుత్వం ఇచ్చే అనుమతి కోసం ఏసీబీ అధికారులు ఎదురు చూస్తున్నట్టు సమాచారం

## ఈ ఫార్ములా..ఓ లొట్టపీసు కేసు

అలాంటప్పుడు అవినీతి ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రాసిక్యూషన్ చేసినా, ఛార్జిషీట్లు- వేసినా ఏమీ చేయలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, గ్యారెంటీలపై పోరాడుతామని పునరుద్ఘాటించారు. గతంలో రూ. 50 లక్షల నోట్ల కట్టలతో కెమెరాలకు అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి గురించి కూడా ప్రజలు తెలుసుకుంటారని అన్నారు. ప్రజల సమస్యల నుండి దృష్టి మళ్లించడానికి ప్రభుత్వం ఫార్ములా-ఈ కేసును ముందుకు తెచ్చిందని ఆరోపించారు. కానీ తాము మాత్రం ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని కెటిఆర్ స్పష్టం చేశారు. ఇకపోతే పాలమూరు ప్రాజెక్టు వెనుకబాటు-కు కాంగ్రెస్, టిడిపి కారణమని గతంలో సిఎం రేవంత్ రెడ్డి అన్నారని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి మీద ఆశతో పాలమూరు ప్రజలు 12 సీట్లు- ఇచ్చారని అన్నారు. జడ్చర్లలో కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి చేసి ఇచ్చామని, మిగతా 10 శాతం పనులు పూర్తి చేస్తే 12 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ వచ్చి 22 నెలలు గడిచినా పాలమూరుకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో లో 10 మంది ఎమ్మెల్యేలు చేరారని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారని, 10 మంది ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకోవడానికి మొహమాటం ఎందుకు? అని కెటిఆర్ నిలదీశారు.

## రైతు సమస్యల పరిష్కారం కోసమే పొలంబాట

### -రాజవరం ఎన్పిడిసిఎల్ ఏఈ గోలి లక్ష్మీ నారాయణ



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 09 (జర్నలిస్ట్ వార్త) :** రైతుసమస్యల పరిష్కారం కోసమే పొలంబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాజవరం సెక్షన్ ఎన్పిడిసిఎల్ ఏఈ గోలి లక్ష్మీ నారాయణ అన్నారు.రాజవరం సెక్షన్ పరిధిలోని చిల్పూర్ మండల కేంద్రం లోని వ్యవసాయ క్షేత్రాల్లో మంగళవారం (ఎన్పిడిసిఎ ల్) ఏఈ గోలి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఏఈ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ ఆపరేషన్ డిఈ వై రాంబాబు ఆదేశాల మేరకు వారంలో ఒకరోజు రైతుల కోసం కేటాయించి పొలంబాట కార్యక్రమం ద్వారా వ్యవసాయక్షేత్రాల్లో ఉన్నసమస్యలు వదులుగా ఉన్న విద్యుత్ తీగలు,అవసరాన్నిబట్టి మిడిల్ పోల్లను నాటించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. తక్కువ ఎత్తులో ఉండి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ నియంత్రికల గద్దెలఎత్తును పెంచి ప్రమాదాల నివారణ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులకు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో ఉన్న అన్ని సమస్యలను ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాశ్వతంగా పరిష్కరించా లనే ఉద్దేశం తోనే పొలంబాట కార్యక్రమం నిర్వహిస్తు న్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ నీలం ఐలేష్,చంద్ర శేఖర్,రామ్మూర్తి,లైన్మేన్లు గునిగంటి కృష్ణం రాజు,గణేష్,సురేందర్ రెడ్డి,ఐలయ్య,అసిస్టెంట్ లైన్మెన్లు డ్యాగల సాంబరాజు, అశోక్, అన్మ్యాన్డ్ వర్కర్ రవి, సురేష్, నాగరాజు, శ్రీనివాస్, సిద్దయ్య, రైతులు మోగు లయ్య, రాజయ్య, సదానందం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# చదువు కునే ప్రతి బిడ్డ మా బిడ్డే

### సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ .

**సత్తుపల్లి/సెప్టెంబర్9(జర్నలిస్టు వార్త):** సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో 200 మంది విద్యార్థిలకు ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, కళాశాల యూనిఫామ్స్ ను మంగళవారం .ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్ అందించారు. తెలంగాణ బాషా దినోత్సవం సందర్భంగా పద్మ విభూషణ్ శ్రీ కాళోజి నారాయణ రావు కి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థి లతో కలిసి ఘన నివాళులు అర్పించారు.ఎంఎల్ఏ డాక్టర్ మట్టా దంపతులు.ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మా కుటుంబ సేవా కార్యక్రమాలు ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో అందిస్తునే ఉంటామని,ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం లో అత్యున్నత ర్యాంక్ లు సాధించిన విద్యార్థినలకు మా ఆశా స్వచ్ఛంద సంస్థ తరుపున ప్రతి సంవత్సరం లాగే ప్రోత్సాహ బహుమతులు అందిస్తాము అని తెలిపారు.





ఇటీవల సత్తుపల్లి నియోజకవర్గం లో సత్తుపల్లి ఎంఎల్ఏ రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్ స్పైర్ %డ% ఇగ్ నైట్ వారి మోటివేషన్ క్లాస్ లు ద్వారా విద్యార్థి నిలు నేర్చుకున్న మంచి విషయాలు గురించి నేరుగా అడిగి తెలుసుకున్నారు.మంచిగా చదువుకొని భవిష్యత్ లో ఉన్నత స్థితిలో మీరు ఉంటే మీ తల్లి తండ్రులు తో పాటు మేము ఎంతో సంతోష పడతామన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ %డ% కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్ దూదిపాల్ల రాంబాబు, నాగుల్ మీరా, సీనియర్ నాయకులు కమల్ పాషా, ఐ శ్రీ ను, మానుకోట ప్రసాద్,పింగళి సామెలు, జీవన్, జమలయ్య పాల్గొన్నారు.

## నాగభరణం కొరకు నగదు అందజేత

**గణపురం/సెప్టెంబర్9(జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో కార్తీక మాసంలో జరగనున్న గణపతి శివలింగ నవగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా జరగనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆలయంలో అర్చకులు ముసునూరి నరేష్ స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు పూజ అనంతరం గణపురం మండల కేంద్రానికి చెందిన పోకల వాసవి కృష్ణమూర్తి దంపతుల కుమారులు చైతన్య కుమార్ పృథ్వీ కుమార్ పోకల సోమలక్ష్మి రాజయ్య గార్ల కీర్తిశేషులు జ్ఞాపకార్థం శివలింగానికి ఆభరణంగా నాగభరణానికి 12.016 రూఆలయ కమిటీ అధ్యక్షులు కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూలా శ్రీనివాస్ గౌడ్ భటిక స్వామి బూర రాజగోపాల్ గౌడ్ మాదాసు మొగిలి గౌడ్ మాదాసు అర్జున్ గౌడ్ ఉయ్యాల బిక్షపతి గౌడ్ దయ్యాల భద్రయ్య పాండవుల భద్రయ్య తదితర భక్తులు పాల్గొన్నారు.



## మహిళను మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

### -స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి. హరిత

**కల్లూరు/ సెప్టెంబర్8(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం అన్నారుగూడెం కి చెందిన మోదుగు శ్రీనివాస్ అనే వ్యక్తి భర్త చనిపోయి ఒంటరిగా నివసిస్తున్న ఒక మహిళ ను ప్రేమిస్తున్నానంటూ పెళ్లి చేసుకుంటానంటూ మాయ మాటలు చెప్పి శారీరకంగా, ఆర్థికంగా వాడుకొని తనతో నాకు సంబంధం లేదంటున్న శ్రీనివాస్ పై సంబంధిత మహిళ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి. హరిత ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణా బాషా దినోత్సవం వేడుకలు

**హుజురాబాద్/సెప్టెంబర్9(జర్నలిస్ట్ వార్త):** హుజురాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రోజున ప్రముఖ కవి,తెలంగాణా ఉద్యమనేత,తెలంగాణ బాషకొరకు,అస్తిత్వం కొరకు పోరాడిన గొప్ప మేధావి .కాళోజీ నారాయణ రావుఅన్నారు. జయంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి.ఆంజనేయరావు గారి ఆధ్వర్యంలో జయంతివేడుకలుజరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి.ఆంజనేయ రావు కాలెజీ నారాయణా రావు చిత్ర పటానికి పూలమాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాళోజీ మహారాష్ట్ర లో జన్మించినప్పటికీ ,మన తెలంగాణా రాష్ట్రములో స్థిరపడిపోయారు,ఇక్కడి వాతావరణముకు,ఇక్కడి భాష , యాసకు,హక్కుల కొరకు తనదైన శైలిలో రచన రూపంలో రాష్ట్ర ప్రజలను ఎప్పటికప్పుడు తేజోవంతులుగా మార్చారు,అంతే కాకుండా నిజాం



వ్యతిరేక విధానాలను,పెత్తందారి తనాన్ని ఎదుర్కోవడానికి యువతను మేల్కొలిపారు. ప్రశ్నించే తత్వం ఉండాలి,నీతి నిజాయితీ గల ప్రభుత్వం,రాజకీయం,ప్రజల్లో సహాయసహకారాలు ఉండాలి అంటూ నా గొడవ పుస్తక రచన తో తెలంగాణా యాసతో చక్కని కవితలు,పద్యాలు,రచనలు చేసి,తెలంగాణా భాషను కాపాడుకోవాలి అని తన పుస్తక రచనల్లో తెలిపారు.మనుష్యులలో స్వార్థం వీడి స్నేహభావం ఉండి,తెలంగాణ రాష్ట్ర భాషను కాపాడుకోవాలి అని ఎప్పటికీ తపనపడిన సాధారణ కవి అని విద్యార్థులనుదేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాశాల తెలుగు బాషో పాదయ్యులు శ్రీ. జి.తులసీ దాసు గారు మాట్లాడుతూ సెప్టెంబర్ 9 అంటే కేవలం తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవమే మాత్రమే కాదు గొప్ప మేధావి కాళోజీ పుట్టిన రోజు కావున,రాబోవు తరం అయిన మీరు ఎప్పటికప్పుడు గతించిన తెలుగు కవుల గురించి చదువుతూ,తెలంగాణా యాసను,భాషను కాపాడుకోవాలి అని తెలిపినారు.ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు ప్రసాద్,సుగుణ, వాసుదేవా రావు,విజేదర్ రెడ్డి,రాజేశం,మల్లారెడ్డి,మిగతా అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు,కళాశాల సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**రాయపర్తి/సెప్టెంబర్ 9(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన బల్ల బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు మాజి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి పరామర్శించారు. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ బి ఆర్ ఎస్ నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి పంపించిన 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ అందజేశారు.ఈ తాజా మాజీ సర్పంచ్ గజవెల్లి అనంత ప్రసాద్,గ్రామ పార్టీ అధ్యక్షులు దోకుడు దేవేందర్,గుడి యుగేందర్ రెడ్డి, వశపాక కుమారస్వామి, వశపాక మారయ్య,వశపాక చిన్న యాకయ్య, దొంతరబోయిన అంజయ్య, రాజయ్య, రామాంజము, రామదాసు, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ మావో 49వ వర్ధంతి సందర్భంగా విప్లవ జోహార్లు

### -సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య.



**బయ్యారం/సెప్టెంబర్ 9(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మండలం కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ మావో 49వ వర్ధంతి సందర్భంగా విప్లవ జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ మావో నాయకత్వంలో 1949లో రిపబ్లిక్ చైనా కమ్యూనిస్టు పార్టీని నిర్మించి షాంకైషేక్,కుమింగ్ టాప్ భూస్వామ్యవాదులకు వ్యతిరేకంగా సన్ యెట్ సేన్ కూటమి ఏర్పాటు చేశాడన్నారు.గొరిల్లా సైన్యం ద్వారా రెండు లక్షల సైన్యం, ఎర్రసైన్యంతో లాంగ్ మార్చ్ చేసి సామ్రాజ్యవాదుల నుండి దేశాన్ని విముక్తి గావించాడని ఆయన అన్నారు.భౌగోళికంగా మన దేశం కూడా చైనాకీ సరూప్యమైన భౌతిక పరిస్థితులు ఉంటాయని,దానికి అనుగుణంగా మన దేశంలో కూడా చైనా తరహా పరిస్థితులకు అనుగుణంగా అనుభవించడం ద్వారా సామాజికంగా,సాంఘికంగా, రాజకీయంగా మార్పులు తీసుకురావడం ద్వారానే ప్రజలకు విముక్తి కలుగుతుందని ఆయన అన్నారు.కామ్రేడ్ మావో చైనాలో భూ పంపిణీ చేసి వ్యవసాయాన్ని మరింతగా అభివృద్ధి చేశాడని ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచాడన్నారు.ఈ కార్యక్రమంలో రామగిరి బిక్షం,తుడుం వీరభద్రం,నేతకాని రాకేష్ ,ఏపూరి వీరభద్రం,కొదమూరు నాగేశ్వరరావు, రమేష్,ఐలయ్య,శేషు,శంకర్,మురళి, సుధాకర్,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్లూరు ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ లో డాక్టర్ ఒకే ఒక్కడు

### -సిబ్బంది కొరత తో ఇబ్బంది పడుతున్న ప్రజలు -.బెడ్లు లేక ఒక బెడ్డు మీద ఇద్దరు లేదా ముగ్గురుకి చికిత్స.

### -నిర్మాణ దశ పూర్తి చేసుకున్న 50 పడకల హాస్పిటల్ ప్రారంభం ఎన్నడూ..!





**కల్లూరు/సెప్టెంబర్9(జర్నలిస్ట్ వార్త):** ప్రస్తుతం తెలంగాణా రాష్ట్రాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణం గా ఖమ్మం జిల్లా కల్లూరు మండలం మండలంలో జ్వరాలు ఎక్కువగానే ఉన్నాయి. మండల పరిధిలో ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో వివిధ రోగాల తో పట్టణం లోని ప్రభుత్వ హెల్త్ కమ్యూనిటీ సెంటర్ కి వచ్చి చికిత్స పొందుతున్నారు. ఇక్కడ చూస్తే రోగులు కిటకీట లాడు తున్నారు విధులు నిర్వహించేది మాత్రం ఒకే ఒక్క డాక్టర్.ప్రభుత్వం హాస్పిటల్ కి వెళితే అక్కడ బిల్లు లు కట్టలేక వాపోతున్న పేసెంట్ లు ప్రభుత్వం హాస్పిటల్ వైపు వస్తే ఇక్కడ డాక్టర్ లు లేక సరి అయిన వసతులు లేక తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న రోగులు. పెద్ద



ఆసుపత్రిలో బీపీ చూస్తున్న పేషంట్ కేర్ సిబ్బంది. ఒక్క బెడ్డు మీద ఇద్దరు లేదా ముగ్గురు పేసెంట్ లను ఉంచి చికిత్స చేస్తున్న వైద్య సిబ్బంది.సిబ్బంది కొరత తో ఇబ్బంది పడుతున్న రోగులు. అలాగే10 కోట్లరూపాయలతో మంజూరు అయినా 50 పడకల ప్రభుత్వం హాస్పిటల్ ప్రస్తుతం ప్రభుత్వం లో నిర్మాణం దశ పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి ఎదురు చూస్తున్నది. కాలం చెల్లిన పాత హాస్పిటల్ నందే ప్రస్తుతం వైద్య సేవలు అందిస్తున్నారు.జిల్లా అధికార యంత్రాంగం కల్పించుకుని త్వరగతినా నూతన ప్రభుత్వం వైద్య శాల ని ప్రారంభించి ప్రజల కు అందుబాటులో కి తీసుకోని రావాలి అని అలాగే 50 పడకల హాస్పిటల్ కి కావాల్సిన వైద్యులను,సిబ్బందిని,అవసరం అయిన మెడికల్ కిట్లను సమాకూర్చాలని పెషేంటలు,స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## కాళోజీ బతుకంతా తెలంగాణ కోసమే

### తహాశీల్దార్ సిహెచ్. నాగరాజు



**బయ్యారం/సెప్టెంబర్ 9 (జర్నలిస్ట్ వార్త):** ప్రజాకవి,స్వాతంత్ర్య సమరయోధుడు,పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా బయ్యారం మండల తహాశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సిహెచ్.నాగరాజు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతు ప్రజాపక్షాన నిలిచి ధిక్కారమే జీవితంగా స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడిపిన మానవతావాది కాళోజీ అని కొనియాడారు.బతుకంతా తెలంగాణ కోసమే అర్పించిన అక్షర తపస్వి కాళోజీ అంటూ నాగరాజు కీర్తించారు.కాళోజీ స్ఫూర్తి కొనసాగే దిశగా ఆయన జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా నాటి ప్రభుత్వం ప్రకటించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సందీప్,సీనియర్ అసిస్టెంట్ వెంకన్న,జూనియర్ అసిస్టెంట్ లక్ష్మినారాయణ,చిరంజీవి, శ్రీ వాస్తవ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ ఫలాలచెక్కును అందించిన డిఈ రాంబాబు


### .నేటి యువతకు రిటైర్డ్ లైన్ ఇన్స్పెక్టర్ మంగ రాజయ్య ఆదర్శం

**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్9 (జర్నలిస్ట్ వార్త) :** విద్యుత్ శాఖలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన మంగ రాజయ్య నేటియువ తకు ఆదర్శం అని డిఈ ఆపరేషన్ ఘనపూర్ (టిజిఎ న్పిడిసిఎల్) వై రాంబాబు అన్నారు. ఎన్పిడిసిఎల్ పరిధిలో వివిధ హెూదాల్లో పనిచేసి గత నెలలో సీనియ ర్ లైన్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగ విరమణ చేసిన మంగ రాజయ్యకు పనిచేసినకాలానికి వారికి న్యాయపరంగా రావాల్సిన ఉద్యోగ విరమణ ఫలాలను (రిటైర్మెంట్ బెనిఫిట్స్) చెక్కును స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో ని డీఈ కార్యక్రమంలో డిఈ ఆపరేషన్ ఘనపూర్ (టిజిఎన్పిడిసిఎల్) వై రాంబాబు మంగళవారం చెక్కు ను అందజేశారు.ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ మంగ రాజయ్య



సేవలు మరువలేనివని క్రమశిక్షణకు మారుపేరైన అతడు ఉద్యోగ జీవితంలో ఏనాడు అలసత్వంఅనేదే దరిచేరకుండా నిజాయితీగా విధులు నిర్వహించి తనకు అప్పజెప్పిన పనులను నిజాయితీ గా నిర్వహించేవాడని అన్నారు. ఒకానొక సమయంలో ప్రమాదవశాత్తూ కాలికి గాయమై నడవలేని స్థితిలో ఉన్నా కూడా కర్ర సహాయంతో విధులకు హాజరైన సందర్భంమరువలేనిదని,నేటి యువకార్మికులు మంగ రాజయ్యను ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని సూచించారు. ఆపరేషన్ అండ్ మెంటనెన్స్ సిబ్బంది విధుల్లో ఆతి జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా నూత న యాప్ లోనే లైన్ క్లియర్ తీసుకొని ఎర్త్ కర్రలను తప్పనిసరిగా ఉపయోగించి పనులు చేయాలన్నారు. ఎర్త్ కర్రలే సిబ్బందికి శ్రీరామరక్ష అని చెప్పారు. పేరుకు పోయిన విద్యుత్ బకాయిల వసూళ్లకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు ఈ కార్యక్రమంలో క్యాష్ సీనియర్ అసిస్టెంట్ మహేందర్,చుకేష్,విద్యుత్ ఉద్యోగుల యూనియన్ నాయకులు మొహమ్మద్ ఫయాజ్,వీర స్వామి,వాసం శ్రీధర్,వెంకటేష్,లక్ష్మణ్, అన్వర్ పాష సిబ్బంది పాల్గొన్నారు.

# రాకేష్ కుటుంబానికి అండగా నాగార్జున డైరీ యాజమాన్యం



**హుజురాబాద్/సెప్టెంబర్9 (జర్నలిస్ట్ వార్త):** హుజురాబాద్ నాగార్జున డైరీలో పాల వాహనం నడుపుతూ జీవనం గడుపుతున్న వంకాయ గూడెం చెందిన మూల రాకేష్ ఇటీవల విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మృతి చెందాడు రాకేష్ కుమార్తె అయిన మూల శాన్వి పేర నాగార్జున డైరీ యాజమాన్యం 150000 రూపాయలు తాడికల్ పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి ఇవ్వడం జరిగింది ఇట్టి పత్రాలను స్వీకరించినా అతని భార్య లావణ్య ఆమె తల్లిదండ్రులు రాకేష్ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యాంతంతో మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్ రావు కి అందుకు కృషి చేసిన ఏజీఎం ఆకునూరి సుధాకర్ సిసిఎం మల్లారెడ్డి సూపర్వైజర్ నరేష్ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# యూరియా కోసం జాతీయ రహదారి పై రైతుల ధర్నా



**నర్సంపేట/సెప్టెంబర్ 9(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట మండలం ఇటికలపల్లి గ్రామంలో యూరియా అందక రైతులు ఇబ్బంది పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏం మాత్రం పట్టించుకోకుండా రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని నర్సంపేట బి ఆర్ ఎస్ రూరల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరములు ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు సరిపడే యూరియా ను వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి తాల్లపెల్లి రాం ప్రసాద్,మాజీ ఎంపీటీసీ భూక్య వీరన్న పిట్టల శ్రీనివాస్ బుర్ర ఆనందం భర్తీ పాక రవి మండల రాజమౌళి బానోతు శంకర్ నాయక్ బానోతు జై కిసాన్ మాడిశెట్టి వేణు పిట్టల సురేందర్ దేశిని రవి రైతులు తదితరులు పాల్గొన్నారు

# రిపోర్టర్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ముువ్వ



**కల్లూరు/సెప్టెంబర్9(జర్నలిస్ట్ వార్త):** మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన మన ప్రగతి రిపోర్టర్ వేము మోహన్ బాబు గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న తెలంగాణ ఇరిగేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు శరవాణిలో కుటుంబ సభ్యులను పరామర్శించి, కాటేపల్లి కిరణ్ కుమార్ ద్వారా మోహన్ బాబు కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాచబంటి నాగేశ్వరరావు, టెక్నో నాగిరెడ్డి, వేణు, రిపోర్టర్లు మల్లేశ్వరరావు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ భూమి పూజ



**తల్లాడ/సెప్టెంబర్9(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం పినపాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ దిమ్మె భూమి పూజ నిర్వహించిన తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తేలపుట్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమానికి చేసిన వైరా మాజీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు ,తెలుగుదేశం పార్టీ నాయకుడు నారపోగు ప్రసాద్, తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించిన వ్యక్తిపై పిడి చట్టం అమలు

### -గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు





**గణపురం/సెప్టెంబర్9(జర్నలిస్ట్ వార్త):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ , కిరణ్ ఖరే, ఐపీఎస్ సంపత్ రావు, డి.ఎస్.పి ఆదేశాల మేరకు, ఘనపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. కరుణాకర్ రావు పలు దొంగతనం కేసులలో నిందితుడయిన దురిశెట్టి నిరంజన్ %ూ/శీ%. శంకర్, వయస్సు: 28 సంవత్సరాలు, కులం: పెరుక, వృత్తి: హోటల్ వ్యాపారం, నివాసం: జంగేడు గ్రామం, భూపాలపల్లి మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అను అతనిపై తేది: 08.09.2025 నాడు ప్రివెంటివ్ డిటెన్షన్ (పిడి) చట్టం అమలు చేశారు.ఆయన పై పలు పోలీస్ స్టేషన్ లలో దొంగతనం కేసుల నమోదు అయినాయి. ఒక్క భూపాలపల్లి జిల్లా లోనే దాదాపు 20 కి పైగా కేసులు నమోదు అయినాయి, పై వ్యక్తి చట్ట విరుద్ధ కార్యకలాపాలలో నిమగ్నమై, ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ వస్తున్నాడు. పోలీసుల హెచ్చరికలు చేసినప్పటికీ, తన దుర్వినయాన్ని కొనసాగించాడు. జిల్లా పోలీసులు ఆయనపై ఉన్న రికార్డులు, నేరప్రవర్తనను సమగ్రంగా పరిశీలించి, ప్రజా శాంతి పరిరక్షణ కోసం ప్రివెంటివ్ డిటెన్షన్ (పిడి) చట్టం కింద అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన్ని చర్లపల్లి జైలు లో నిర్బంధించారు. జిల్లా ప్రజలకు శాంతి, భద్రత కల్పించడం మా బాధ్యత. ఇటువంటి అలవాటు పడిన నేరస్థులపై కఠిన చర్యలు కొనసాగిస్తామని జయశంకర్ భూపాలపల్లి ఎస్పి కిరణ్ ఖరే, ఐపీఎస్ , సంపత్ రావు, డి.ఎస్.పి ఘణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన సిహెచ్. కరుణాకర్ రావు తెలిపారు.

# బాధిత కుటుంబానికి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం



**రాయపర్తి/సెప్టెంబర్ 9(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన వశపాక రవికుమార్ అనారోగ్యం హైదారాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ల కు సుచించారు.ద

# ఘనంగా ప్రజా కవి కాళోజీ జయంతి వేడుకలు



**రాయపర్తి/సెప్టెంబర్ 9(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తహసిల్దార్ ముల్కనూరి శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యాస లో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్య పరిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ఐ చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడికి అందని ద్రాక్షగా మారిన ఇందిరమ్మ ఇల్లు





**తల్లాడ/సెప్టెంబర్9(జర్నలిస్ట్ వార్త):** నిరుపేదలకు ఇవ్వాల్సిన ఇల్లులు డాబా పడేసుకోండి.ఇల్లు ఇస్తున్నారు బిల్లుపాడు సెక్రెటరీ సాయికుమార్ బిజెపి నాయకుడు రాయల రమేష్ఖమ్మం జిల్లా కలెక్టర్ పంపించిన ఇందిరమ్మ ఇల్లు లిస్టు తొలగించిన, బిల్లుపాడు గ్రామ సెక్రెటరీ.అందని దాక్షగా మారిన ఇందిరమ్మ ఇల్లురెండుసార్లు సర్వే చేసిన సర్వేర్ లో పేర్లు తొలగించిన,పట్టించుకోని అధికారులునిజమైన ఇల్లు లేని నిరుపేదలకు ఇవ్వాలని పై అధికారులను మభ్యపెట్టినగ్రామ సెక్రెటరీ.తిరిగి ఎంపిక చేయవలసినతల్లాడ మండలంలో బిల్లుపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు అర్హులు కానీ వాళ్లకు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాన్ని కొందరు దుర్యోగంపరుస్తున్నారు. తల్లాడ మండలం బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ రాయల రమేష్ మాట్లాడుతూ,ఉన్న ఒంటరి ఆడవాళ్లకు ఇవ్వాలని,నిరుపేదలకు ప్లాటు ఉండి కూడా ఇవ్వకుండా ఇల్లు ఉంది, ఇల్లును పడగొట్టిన వాళ్లకు వీళ్ళు ఇచ్చారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు,ఇప్పటికైనా గ్రామములో ఎవరైతే నిరుపేదలు ఉన్నారు సర్వే చేసి క్రమబద్ధకలలో ఉన్నత అధికారులు దృష్టి సాదించి నిజమైన నిరుపేదలకు ఇవ్వాలని,అధికారులు సర్వే చేసి,లిస్టును బయట పెట్టకుండా దాస్తున్న బిల్లుపాడు సెక్రటరీ పై చర్య తీసుకోవాలని బిజెపి పార్టీ నాయకుడు రమేష్ అన్నారు ఇప్పటికైనా గుర్తించి ఇల్లు లేని నిరుపేదలకు ఇవ్వాలని సర్వే చేసిన లిస్టులో పేరును తొలగించి గ్రామ ఓటర్లు అడుగుతున్నారు

# సాహిత్యం ద్వారా సమాజ మార్పుకు కృషి చేసిన ప్రజాకవి కాళోజీ నారాయణరావును స్ఫూర్తిగా తీసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి/సెప్టెంబర్9(జర్నలిస్ట్ వార్త):** సాహిత్యం ద్వారా సమాజ మార్పుకు కృషి చేసిన ప్రజాకవి కాళోజీ నారాయణరావును స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కాళోజీ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కాళోజీ రచనలు ప్రజల్లో చైతన్యం నింపాయని, ఆయన జీవితం అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. తన కవిత్వం ద్వారా స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించి, తెలంగాణ ప్రజలను జాగృతం చేసిన మహాకవి కాళోజి నారాయణరావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషా దినోత్సవంగా ప్రకటించినట్లు తెలిపారు. తెలంగాణా భాషా దినోత్సవంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9న నిర్వహించడం ద్వారా కాళోజి సాహిత్య సేవలను స్మరించుకోవడం గర్వకారణమని, కాళోజి కవిత్వంలో మన భాష, మన భూమి, మన సంస్కృతి ప్రతిబింబించాయని పేర్కొన్నారు. కాళోజి కవి మాత్రమే కాదని, సామాజిక చైతన్యానికి మార్గదర్శకులని కొనియాడారు.కాళోజి చూపిన మార్గంలో సాగితే మన భాష, మన సంస్కృతి మరింత వెలుగొందుతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువుకునే విద్యార్థులకు శాపంగా యూరియా పంపిణీ

### -పంచాయతీలు,పాఠశాలలే రైతు సొసైటీలకు అడ్డాలు....? -పంచాయతీ కార్యాలయాలే.. ఎరువులకు గోడౌన్ లా..?

### -ప్రభుత్వ పాఠశాలలో యూరియా కోసం రైతుల క్యూపన్ లో కోసం క్యూ లైన్. -చూసి చూడనట్లు అధికారులు







**బయ్యారం/సెప్టెంబర్9 (జర్నలిస్ట్ వార్త)** రైతులకు సేవ చేసేందుకు రైతులకు ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండేటందుకు,గ్రామపంచాయతీలను గోడౌన్ అడ్డాలుగా వాడుకుంటూ,తమ కార్యకలాపాలను నాయకులు గత కొన్ని సంవత్సరాలుగా యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు.ఈ మధ్యకాలంలో రైతులకు యూరియా కొరతతో అనేక ఇబ్బందులు పడుతూ ఉన్నారు. యూరియా కొరత రైతులకు శాపంగా మారినా,ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు కూడా యూరియా శాపంగా మారింది. వివరాల్లోకి వెళ్తే బయ్యారం మండలంలోని రైతు సహకార సంఘం కార్యాలయం మండల కేంద్రంలో గత అనేక సంవత్సరాలు నుండి కొనసాగుతుంది.ఈ మధ్యకాలంలో గత రెండు మూడు సంవత్సరాల నుండి సొసైటీ అనుబంధంగా పలు గ్రామపంచాయతీ పరిధిలో సొసైటీ అనుబంధ సెంటర్ లను కొనసాగిస్తూ రైతులకు చేరువగా సేవలను అందిస్తున్నట్లు రైతులు తెలుపుతున్నారు.ఉప్పలపాడు గ్రామంలో మంగళవారం రైతులు యూరియా కోసం ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలనందు పెద్ద ఎత్తున రైతులు గుమికూడి క్యూ లైన్ లు కట్టి కూపన్ల కోసం బారులు తీరి వ్యవసాయ,రెవిన్యూ, పోలీసుల పర్యవేక్షణ లో కూపన్ ల కోసం ప్రభుత్వ పాఠశాల నడుస్తున్న సందర్భంలోనే రైతుల అక్కడికి చేరుకొని పెద్ద ఎత్తున గుమి కూడడంతో విద్యార్థులు ఒకింత ఆందోళనకు గురయ్యారు.సాయంత్రం 3 గంటలకే బడి గంట కొట్టి ఇంటికి పంపించినట్లు సమాచారం.ఈ విషయంపై తల్లిదండ్రులు యూరియా కోసం ప్రభుత్వ పాఠశాలను ఉపయోగించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.చదువుకునే విద్యార్థులు మా తల్లిదండ్రులు యూరియా కోసం మా స్కూలుకు వచ్చారేంటని ఒకింత ఆందోళనకు గురయ్యారు.గ్రామపంచాయతీ కార్యాలయం పక్కనే సొసైటీ నిర్వాహకులు ఓ గదిని గోడౌన్ గా మార్చి యూరియాను నిలువ చేశారు. దీనితో ప్రభుత్వ పాఠశాలలో రైతుల క్యూ లైన్ లో అధికారులు రాసే కూపన్ లను తీసుకొని గ్రామపంచాయతీలోని యూరియా నిల్వ గోడౌన్ వద్ద చేరుకొని యూరియా కట్టలు రైతులకు అధికారులు పంపిణీ చేశారు. దీనిపై మండల విద్యాశాఖ అధికారిని దేవేంద్ర చారిని వివరణ కోరగా పాఠశాల నడుస్తున్న సమయంలో రైతులు అక్కడికి వస్తున్న విషయం నాకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని, పాఠశాల విధుల సమయంలో విద్యార్థుల చదువులు ఆటంకం కలగకుండా సంబంధిత విద్యాశాఖ నుండి పాఠశాల ఆవరణలో రైతుల యూరియా కట్టల కోసం కూపన్ల కోసం అధికారుల అనుమతి తీసుకోవాలని,దీనిపై పరిశీలన చేసి వివరాలు తెలుసుకుంటానని తెలిపారు.

దీనిపై ఎంపీడీవో విజయలక్ష్మి నీ వివరణ కోరగా ఉప్పలపాడు గ్రామపంచాయతీలో సొసైటీ సబ్ సెంటర్ కోసం పంచాయతీ కార్యాలయ గదిని వాడుకున్నట్లు తమకు తెలియదని,అది ఎప్పటి నుంచి నిర్వహిస్తున్నారో నాకు సమాచారం తెలియదు.పై అధికారులను అడిగి తెలుసుకుంటానని బదులిచ్చారు.

దీనిపై మహబూబాబాద్ జిల్లా డిపిఓ హరి ప్రసాద్ ను ఫోన్ లోవివరణ కోసం ప్రయత్నం చేయగా,మీటింగ్ లో ఉన్నా అని తెలిపారు.

## గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు

# సమగ్ర ప్రణాళికను రూపొందించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి /సెప్టెంబర్9(జర్నలిస్ట్ వార్త):** గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గోదావరి పుష్కరాలు నిర్వహణకు శాఖల వారిగా చేయాల్సిన ఏర్పాట్లుపై రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, అగ్నిమాపక, వైద్య, ఆర్టీసీ, విద్యుత్తు, ఉద్యాన,
ఆర్ అండ్ బి, మహిళా సంక్షేమ, జాతీయ రహదారులు, మత్స్య, దేవాదాయ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ
2027 సంవత్సరంలో జరుగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది భక్తులు రానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో ముందుగానే భక్తులకు చేపట్టాల్సిన సౌకర్యాలపై



సమగ్ర కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.
భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, శానిటేషన్, వైద్య, రవాణా, భద్రత తదితర సౌకర్యాలను సమగ్రంగా కల్పించాల్సిన అవసరం ఉన్నందున రానున్న 3 రోజుల్లో చేపట్టాల్సిన పనులపై అంచనా నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా ఘాట్ల వద్ద శుభ్రత, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, తాత్కాలిక వసతి గృహాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసే దిశగా తక్షణం శాఖల



వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట లో రోబోటిక్స్ వర్క్‌షాప్ నిర్వహణ

### ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ మల్లం నవీన్



**నర్సంపేట/సెప్టెంబర్9 (జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), నర్సంపేటలోని భౌతిక శాస్త్ర విభాగం, హైదరాబాదుకు చెందిన సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ భాగస్వామ్యంతో సెప్టెంబర్ 10, 2025 (బుధవారం) ఒక రోజు రోబోటిక్స్ వర్క్‌షాప్‌ను (కార్యశాల) నిర్వహిస్తున్నారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నమోదు చేసుకున్న విద్యార్థుల నుండి ఎంపిక చేసిన 40 మంది విద్యార్థులకు 21 ప్రాక్టికల్ రోబోటిక్ ప్రయోగాల ద్వారా ప్రత్యక్ష శిక్షణ ఇవ్వబడుతుంది. సాంప్రదాయ విద్యా విధానానికి, ఆధునిక సాంకేతిక ప్రపంచ అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే ఈ వర్క్‌షాప్ యొక్క లక్ష్యం. దీనికి సంబంధించిన కరపత్రాన్ని, డిటైల్డ్ బ్రోచర్ ను కళాశాల ప్రిన్సిపాల్ మరియు వర్క్ షాప్ చైర్పర్సన్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మరియు వర్క్ షాప్ కన్వీనర్ మరియు భౌతిక శాస్త్ర అధ్యాపకులు భైరి సత్యనారాయణ లు, వర్క్ షాప్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు డా.కందాల సత్యనారాయణ, ఆర్.రుద్రాణి, డా.పూర్ణ చందర్ మరియు అడ్వైసోరీ కమిటీ సభ్యులు ఎం.ఎం.కె. రహీముద్దీన్, డా.ఎం.సోమయ్య, ఎస్. కమలాకర్, డా.రాంబాబు

**వర్క్‌షాప్ ఉద్దేశ్యాలు :**

రోబోటిక్ %డ% కంప్యూటర్ సైన్సెస్‌పై విద్యార్థుల ఆసక్తిని ప్రేరేపించడం
స్వచ్ఛమైన శాస్త్రాలలో రోబోటిక్స్‌ను వర్తింపజేయడానికి విద్యార్థులను మార్గనిర్దేశం చేయడం
నిజ జీవిత సమస్యలను పరిష్కరించడానికి రోబోటిక్స్‌ను వర్తింపజేయడానికి విద్యార్థులను రూపొందించడం
తాజా మరియు అధునాతన సాంకేతికతలతో విద్యార్థులను పరిచయం చేయడం
విద్యార్థులకు డిజిటల్ ఎలక్ట్రానిక్స్‌లో నైపుణ్యాలను అందించడం
విద్యార్థులకు తోటి సమూహాలతో కలిసి పనిచేయడం మరియు పని చేయడం నేర్పడం
విద్యార్థులలో ఆసక్తిని కలిగించడం
బాధ్యతాయుతమైన పౌరులుగా పరిణామం చెందడానికి విద్యార్థులకు చేయూత నివ్వడం

**వర్క్‌షాప్ లక్ష్యాలు:**

భవిష్యత్ శిక్షకులుగా మారడానికి ఒకే వర్క్‌షాప్‌లో 40 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం
21 సరళమైన ఎంపిక చేసిన రోబోటిక్ ప్రయోగాలను బోధించడం
కాలేజ్ రోబోటిక్స్ క్లబ్‌ను ఏర్పాటు చేయడం
శిక్షణ పొందిన 20 మంది విద్యార్థులతో ఎవర్-రెడీ-డ్రీమర్‌ల బృందాన్ని ఏర్పాటు చేయడం
'7-స్థాయి సవాళ్లను' పరిష్కరించడానికి విద్యార్థులను ప్రోత్సహించడం
ఆర్డినో బోర్డులను ప్రోగ్రామ్ చేయడానికి విద్యార్థులను ప్రోత్సహించడం

**వర్క్‌షాప్ ముఖ్యాంశాలు**

ఈ వర్క్‌షాప్ లో పాల్గొనే విద్యార్థులు స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలు పొందగలరు. విద్యార్థులు రోబోటిక్స్, దాని అనువర్తనాలపై ప్రాథమిక పరిజ్ఞానాన్ని పొందుతారు మరియు ఇ-సర్టిఫికేట్‌ను అందుకుంటారు. దీర్ఘకాలంలో, ఈ వర్క్‌షాప్ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక అభివృద్ధిలతో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండటానికి మరియు వారి కెరీర్ అవకాశాలను మెరుగుపరుచుకోవడానికి సహాయపడుతుంది.
ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ క్రింది అవకాశాలు లభిస్తాయి: (1) భవిష్యత్ వర్క్‌షాప్‌లకు శిక్షకులుగా, మెంటార్‌లుగా మారడం. (2) భవిష్యత్ రోబోటిక్స్ కార్యక్రమాలకు ఉచిత సహకారం పొందడం. (3) హైదరాబాద్ ఎగ్జిబిషన్, హైదరాబాద్ సైన్స్ డే ఫెస్టివల్ వంటి ప్రతిష్టాత్మక ఈవెంట్‌లలో పాల్గొనడం. (4) కళాశాల రోబోటిక్స్ క్లబ్‌లో జీవితకాల సభ్యులుగా మారడం.

**అర్హతలు ఇతర వివరాలు:**

ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనడానికి బీఎస్సీ (ఫిజికల్ సైన్సెస్), బీఎస్సీ (లైఫ్ సైన్సెస్), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), మరియు బీఏ (కంప్యూటర్ అప్లికేషన్స్) ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు అర్హులు. బలమైన ఆసక్తి, క్రమం తప్పని హాజరు, మరియు సకాలంలో స్పందించే తత్వాన్ని బట్టి ఎంపిక జరుగుతుంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట విద్యార్థులకు ఈ వర్క్‌షాప్ ఉచితం.

**వేదిక:**

ఫిజిక్స్ ల్యాబ్-1 (గది నం.24), గ్రౌండ్ ఫ్లోర్, భౌతిక శాస్త్ర విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల , నర్సంపేట.

## రాబోయే మూడు సంవత్సరాలలో

# అర్హుల అందరకి ఇందిరమ్మ ఇళ్లు :మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో/సెప్టెంబర్9(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టమైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉన్నాం. పేదలకు అండగా నిలవడం మా ప్రభుత్వ ధ్యేయం. రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాంఅని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాయకన్‌గూడెం గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. నర్సింహులగూడెం గ్రామంలో రూ. 1.33 కోట్లతో కిష్టాపురం%-%నర్సింహులగూడెం పీఆర్ రోడ్డుకు, కిష్టాపురం గ్రామంలో రూ. 1.61 కోట్లతో కిష్టాపురం%-%పోచారం పీఆర్ రోడ్డుకు, రూ. 2.40 కోట్లతో కిష్టాపురం%-%ముత్యాలగూడెం పీఆర్ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. జుజ్జులరావుపేటలో రూ. 88 లక్షలతో జుజ్జులరావుపేట ఆర్ అండ్ బి రోడ్డును మల్లాయిగూడెం పీఆర్ రోడ్డుతో కలిపే బీటీ రోడ్డ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూసుమంచి జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. కూసుమంచి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాండ్ బజార్‌ను ప్రారంభించారు. "ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు తక్కువ ధరకే ఒక టన్ను గోదావరి ఇసుకను రూ. 1100కు, ఇతర అవసరాలకు టన్ను రూ. 1300కు





అందుబాటులో ఉంచాం" అని మంత్రి తెలిపారు. అనంతరం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నేలకొండపల్లి మండలానికి చెందిన 42, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 82 మొత్తం 124 మందికి కాటమయ్య రక్షక కిట్లు పంపిణీ చేశారు. కూసుమంచి మండలానికి చెందిన 18 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 20 మంది క్రైస్తవ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ%%
"గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల 15 వేల కోట్ల రూపాయల అప్పు చేసి పేదలపై భారాలు మోపింది. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని వదిలేసింది. కానీ వేల కోట్లు దండుకోవచ్చని కాళేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ ఖర్చుతో కట్టారు. ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం భిన్నంగా పేదల కోసం నిజాయితీగా పనిచేస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం అని గుర్తు చేశారు. ఇల్లు అవసరమైన ప్రతి అర్హుడి కల నెరవేర్చే వరకు ప్రభుత్వం వెనకడుగు వేయదని పొంగులేటి భరోసా ఇచ్చారు.

## రైతులు పై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**కల్లూరు/సెప్టెంబర్9(జర్నలిస్ట్ వార్త):** రైతులకు అవసరమైన యూరియా సకాలంలో అందించాలని కోరిన రైతులు పై కల్లూరు పోలీసులు నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం చెన్నూరు సోసైటి కార్యాలయం, యాజ్ఞ నారాయణపురం కేంద్రాల్లో యూరియా పంపిణీ రైతు సంఘం బృందం పరిశీలించి భారీ క్యూ లైన్లో ఉన్న రైతులతో మాట్లాడారు. మండలం లో యూరియా సరఫరా వివరాలు మండల వ్యవసాయ అధికారి రూపా నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత ఇరవై రోజుల క్రితం చెన్నూరు సోసైటి పరిధి లో రైతులు యూరియా అందకపోవడంతో నిరాశతో రోడ్డు పై నిరసన వ్యక్తం చేశారనే నేపంతో రైతులు మాదాల వెంకటేశ్వరరావు, రావూరి వెంకటేశ్వరరావు,ఆళ్ళ శ్రీకాంత్, దండాల లక్ష్మయ్య లపై పోలీసులు నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని కోరారు. యూరియా అందక రైతులు మూకుమ్మడిగా రోడ్డు పై నిరసన వ్యక్తం చేస్తే రాజకీయ ఒత్తిళ్లు తో కావాలనే రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మాదాల వెంకటేశ్వరరావు, రావూరి వెంకటేశ్వరరావు తోపాటు రైతులు పైన కేసు నమోదు చేశారని అన్నారు. నేటి కి యూరియా రైతులకు అవసరమైన మేరకు సరఫరా లేదని చెన్నూరు, యాజ్ఞ నారాయణపురం, పోచారం కేంద్రాల్లో ఎన్ని ఎకరాల సాగు భూమి ఉన్న కేవలం ఒకే యూరియా బస్తా ఇస్తున్నారు అని ఎక్కువ సాగు భూములు ఉన్న రైతులతోపాటు కౌలు రైతుల కూడా ఐదు నుంచి పది ఎకరాలు సాగు చేసి యూరియా కోసం క్యూ లైన్లో ఉండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు, కేంద్ర ప్రభుత్వం యూరియా విదేశాల నుంచి దిగుమతి సకాలంలో చేయకపోవడంతో మరియు తెలంగాణ రాష్ట్రం లో ఉన్న రామగుండం యూరియా ఉత్పత్తి పరిశ్రమ వంద రోజులు పైగా మూసి వేయడం, ఒరిస్సా లోని ఎరువుల పరిశ్రమ కూడా ఉత్పత్తి ఆగిపోయి దేశవ్యాప్తంగా రైతులు యూరియా సంక్షోభం ఎదురుకుంటున్నారు అని అన్నారు, జిల్లా లో వరి, పత్తి సాగు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆగస్టు సెప్టెంబర్ నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని కల్లూరు మండలం లో వరి నాట్లు వేసి అరవై నుంచి ఎనభై రోజులు అవుతున్న నేపథ్యంలో వరి కి యూరియా ఎక్కువగా అవసరం ఉన్న పరిస్థితుల్లో ఎక్కువగా యూరియా సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మాదాల వెంకటేశ్వరరావు, మహిళ రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ బొంతు సమత, రైతు సంఘం మండల అధ్యక్షులు సామినేని హనుమంతరావు, కార్యదర్శి ముదిగొండ అంజయ్య,వీరభద్రం, వల్లె బోయిన రామనాధం,దొమతొట్టి పుల్లయ్య, రాజారావు, నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ రావి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన ప్రభుత్వ హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలి

### - కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కి వినతి పత్రం.



**కల్లూరు/సెప్టెంబర్9(జర్నలిస్ట్ వార్త):** కల్లూరు మునిసిపల్ కేంద్రం లో 10 కోట్లరూపాయలతో మంజూరు అయినా 50 పడకల ప్రభుత్వం హాస్పిటల్ నిర్మాణం దశ పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి ఎదురు చూస్తున్నది. జిల్లా అధికార యంత్రాంగం కల్పించుకుని త్వరగతినా నూతన ప్రభుత్వం వైద్య శాల ని ప్రారంభించుకుండా కాలం చెల్లిన పాత హాస్పిటల్ లోనే రోగులకు చికిత్స వైద్య అందిస్తున్నారు.దీనివల్ల రోగుల సంఖ్య పెరగడం వల్ల హాస్పిటల్ వసతులు సరిపోవడం లేదని వెంటనే నూతన ప్రభుత్వం హాస్పిటల్ ని ప్రారంభించాలని సీపీయమ్ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కల్లూరు సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. అనంతరం తన్నీరు కృష్ణార్జునరావుమాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో గ్రామాల్లో మరియు మండల కేంద్రంలో విషజ్వరాలు విపరీతంగా పెరుగుతున్నాయి.దానికి అనుగుణంగా ఇప్పుడు వున్న పాత హాస్పిటల్ లో సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు మరియు రోగులు కూడా ఇబ్బందులు పడుతున్నారు ఒక్కోమంచమీద ఇద్దరు రోగులు ఉన్నారు,సరైన వైద్య సదుపాయాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు మరియు పూర్తి స్థాయిలో వైద్యులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు.అలాగే ఆసుపత్రి భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.కావున నూతన ఆసుపత్రి భవనం లోకి వెంటనే ప్రారంభించి పూర్తి స్థాయిలో రోగులకు వైద్య సేవలు అందించాలని,అన్నిరకాల వైద్య సిబ్బందిని నియమించాలని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈకార్య క్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు బట్టు నరసింహారావు, నాయకులు నాయుడు రవికొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు చిన్నారులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ఉచిత షూస్ పంపిణీ

### - మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సేవా కార్యక్రమానికి శ్రీకారం

### - కూసుమంచి మండలంలోని 62 పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ



**కూసుమంచి/సెప్టెంబర్9 (జర్నలిస్ట్ వార్త):** పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు ఉచితంగా షూస్ పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది. మంగళవారం కూసుమంచి మండలం నరసింహులగూడెంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వయంగా 1 నుంచి 5వ తరగతి చదువుతున్న బాలబాలికలకు షూస్ అందజేశారు. మిగిలిన ప్రాంతాల్లో ఆయా ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ నిర్వహించారు.
కూసుమంచి మండలంలోని 62 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ చేశారు. కొత్త షూస్ అందుకున్న చిన్నారులు ఆనందంతో కళకళలాడారు.
ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎల్లప్పుడూ పేదల అంటే మక్కువ చూపే నాయకుడు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ ట్రస్ట్ తీసుకుంటున్న ఈ తరహా చర్యలు చిన్నారుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయి. ఒక చిన్న అవసరాన్ని తీర్చడం ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచడం మంత్రి ప్రత్యేకత". తల్లిదండ్రులకు వ్యయ భారాన్ని తగ్గించడంలో, చిన్నారులకు సౌకర్యం కల్పించడంలో పెద్ద సహాయం. ఇలాంటి సేవా చర్యలు మరిన్ని జరగాలని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు.